# బాలికలను చదవనిద్దాం ఎదగనిద్దాం





**నారాయణపేట జనవరి 24(వు దయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లాలో బాలికలను చదివించి ఎదగనిచ్చి బాలికా సాధికారత సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతకం చేసి మాట్లాడారు. బాలిక విద్యకు ప్రాధాన్యత నిచ్చి వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేట ను మార్చడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి సమూలంగా బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్ ఛార్జీ జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, డీపీఆర్ వో రషీద్, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు , జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు , జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, ఇన్ ఛార్జి డీసీపీ కరిష్మా , చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నర్సిములు, తిరుపతయ్య, వెంకట్, సాయి ,మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్ల నిధులతో బ్రిడ్జి శంకుస్థాపనఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ జనవరి 24 (వు దయం ప్రతినిధి)**



అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిలో నిలపడమే తన లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని గానుగట్టు తండా లో నాలుగు కోట్ల నిధులతో కాంగ్రెస్ నేతలతో కలిసి వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు దీంతోపాటు రైతులకు ఉద్యాన శాఖ ద్వారా మంజూరైన కూరగాయల బుట్టలను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మోతిలాల్ నాయక్, సంజీవ యాదవ్, పర్వత్ రెడ్డి, లచ్చి రామ్ నాయక్,
హరి కిషన్ నాయక్, గుణల శ్రీను, ప్రసాద్, శంకర్ నాయక్, తోపాటు పలువురు నాయకులు అధికారులు, మహిళలు పాల్గొన్నారు

## బాల సదన్ కొత్త భవనం ప్రారంభం



**మహబూబ్ నగర్ జనవరి 24(వుదయం ప్రతినిధి):**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డలోని స్టేట్ హోమ్ ప్రాంగణంలో బాలికల కోసం నిర్మించిన కొత్త బాలసదన్ భవనాన్ని శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.1.34 కోట్ల వ్యయంతో ఈ బాలసదన్ భవనం నిర్మించబడింది. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ బేటీ బచావో – బేటీ పడావో పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు బాలసదన్ ఒక ఇంటిలా మారుతుందని, ఇక్కడ వారికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రత్యేకంగా బాలికలు పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న డీకే అరుణ, బాలసదన్‌ల ద్వారా వారికి సమతుల్యమైన ఆహారం, ఆరోగ్య పరీక్షలు, విద్య అందిస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని అన్నారు. మంచి ఇంజనీరింగ్ డిజైన్ తో భవనాన్ని నిర్మించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇంజినీర్లను ఆమె అభినందించారు. బాలసదన్ పరిసరాలను శుభ్రంగా ఉంచి, మొక్కలు నాటి హరితవనం పెంచాలని అధికారులను సూచించారు.అనాథ పిల్లల దత్తత ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తూ వారికి కొత్త కుటుంబాలు లభించేలా కృషి చేస్తున్న మహిళా అభిరుధి శిశు సంక్షేమ శాఖా సిబందినీ ఎంపీ ప్రశంసించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి బాలసదన్‌లో చేర్చి, వారికి ఆహారం, ఆరోగ్యం, విద్య అందించి వారి స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేయాలని అధికారులకు సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, బాలసదన్‌లో నివసిస్తున్న అనాథ పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా అన్ని విధాలుగా సంరక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ, బాలసదన్‌లో నివసిస్తున్న బాలికలు కొందరు ఇద్దరు తల్లిదండ్రులను కోల్పోయినవారు, మరి కొందరు కుటుంబ పరిస్థితులు, నేర నేపథ్యాల కారణంగా అనాథలైనవారు లేదా కుటుంబాలు విడిచిపెట్టిన అర్ధ అనాథలని తెలిపారు. ఈ బాలికలకు కేవలం భోజనం, నివాసం, దుస్తులు మాత్రమే కాకుండా విద్య, వైద్య సదుపాయాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపి పిల్లలతో పాటు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,విద్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రం టీజీ ఈడబ్ల్యూ ఐ డి సి ఈ ఈ రామచంద్రం ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రిజిస్ట్రీ పై స్పెషల్ డ్రైవ్...

**జగిత్యాల జనవరి 24 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు రిజిస్టరీ ప్రక్రియను వేగవంతం చేయడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాలకు రైతు రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలని అలాగే ప్రభుత్వ పథకాలు సకాలంలో పారదర్శకంగా రైతులకు అందించేందుకు రైతు రిజిస్ట్రీ ఎంతో కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు జిల్లాలో మొత్తం 2 లక్షల 46 వేల 317 మంది రైతులు ఉండగా ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 233 మంది రైతుల రిజిస్ట్రీ పూర్తి చేసినట్లు తెలిపారు ఇంకా 1 లక్ష 20వేల 84 మంది రైతుల రిజిస్ట్రేషన్లు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు పెండింగ్లో ఉన్న రైతుల రిజిస్ట్రీ ని త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లేదా మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లను సంప్రదించి రైతు రిజిస్ట్రీ నమోదు పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది

### ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని

# సందర్శించిన అధికారి

**మహబూబ్ నగర్ జనవరి 24(వుదయం ప్రతినిధి):**



జడ్చర్ల మండలం లో ఆగ్రో రైతు సేవ కేంద్రం 2 లో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లాలో యూరియా విక్రయం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతుందన్నారు. యూరియా కొనుగోలు చేయవలసిన రైతు గూగుల్ ప్లేస్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యే , మీ యొక్క పాటాదారు పాసు పుస్తకం ఎంటర్ చేసి వచ్చిన ఓటీపీ ద్వారా ఈ సీజన్ లో రైతులు వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే సీజన్ కు సంబంధించిన యూరియా ఎలిజిబులిటీ రైతు కు చూపించడం జరుగుతుంది అన్నారు.తదనంతరం రైతు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంటర్ చేసిన యెడల జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్నది అనేది రైతు కు కనిపిస్తుందన్నారు.

రైతు తనకు అందుబాటులో ఉన్న మండలం, డీలర్ ను ఎంచుకుని బుక్ చేసుకునే సదుపాయం కలదు. ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులోకి తేవడం వలన ఎరువుల దుకాణం దగ్గర రైతులు బారులు తీరే పరిస్థితి కానీ, యూరియా దొరకక రైతులు వెనుదిరిగి పరిస్థితి కానీ అలాగే రైతులు యూరియా కోసం తమ సమయం వృధా కాకుండా ఇంటి వద్ద నుండే బుక్ చేసుకొని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది.తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారి గారు తెలియపరుస్తూ యాప్ మొదలు అయిన నాటి నుంచి నేటి వరకూ మహబూబ్నగర్ జిల్లాలో 49750 మంది రైతులు 168869 యూరియా బస్తాలను బుక్ చేసుకొని కొనుగోలు చేయడం జరిగింది. ఈ నెల 24 నుండి 13905 యూరియా బస్తాలు ఇంకను రైతులకు బుక్ చేసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉన్నాయి అన్నారు.

## రంజాన్ మాసాన్ని శాంతియుతంగా మత సామరస్యంతో జరుపుకోవాలి

**మహబూబ్ నగర్ జనవరి 24(వుదయం ప్రతినిధి) :**



జిల్లా వ్యాప్తంగా వచ్చే నెలలో ప్రారంభమయ్యే రంజాన్ మాసాన్ని శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కలిసి శనివారం కలెక్టరేట్‌లోని వి.సి సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.రాబోయే నెలలో రంజాన్ పండుగ ప్రారంభం కానున్న నేపథ్యంలో, పండుగను క్షేమంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దల నుంచి సూచనలు, సలహాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.సమావేశం లోజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, రంజాన్ సందర్భంగా మున్సిపాలిటీ లలో,పంచాయతీ లలో ,పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులకు ప్రజలకు సురక్షితమైన నీటి సరఫరా అందించాలని సూచించారు.ఈద్గా మైదానం రాళ్లు రప్పలు తొలగించేందుకు సమావేశం లో తెలిపిన విధంగా డోజర్ తో ప్రార్థనలు చేసుకునేందుకు చదును చేయాలని అధికారులను ఆదేశించారు లైటింగ్ ఏర్పాట్లు కూడా చేయాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.విద్యుత్ అధికారులు పవర్ కట్ లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని,మొబైల్ ట్రాన్సఫర్మర్ లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.మసీదుల వద్ద చెత్త ,డ్రైన్ లు పరిశుభ్రం చేయాలని, మైనర్ రిపేర్ లు ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు.రద్దీ మార్గాల్లో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. షబ్ ఏ బరాత్ సందర్భంగా రాత్రి మసీదుల వద్ద పూర్వీకుల సమాధులు వద్ద పారిశుధ్యం,లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు గ్యాస్ రీ ఫిల్లింగ్ రెగ్యులర్ గా డిమాండ్ అనుసరించి చేయాలని,చక్కెర అదనపు కోటా సరఫరా చేయాలని అన్నారు.రేషన్ షాపులు ఇబ్బంది లేకుండా తెరచి ఉంచేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మసీదుల మరమ్మతులు, ఈద్గాల పరిసరాల్లోని పొదలను తొలగించడం, పరిశుభ్రత పనులు, మసీదులు, ఈద్గాల్లో నిరంతర నీటి సరఫరా, మైనర్ రిపేర్లు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే, రంజాన్ మాసంలో రోడ్డు పక్క వ్యాపారులు, హాకర్లు, దుకాణాలు రాత్రి వేళల వరకు తెరిచి ఉంచేందుకు ఎటువంటి సమస్య ఉత్పన్నం కాదని తెలిపారు.పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాలని, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు. అలాగే, మండల తహసీల్దార్లు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ బహుమతులు అందజేయాలని సూచించారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముస్లిం మత పెద్దలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం...



బీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం

**మెట్ పల్లి జనవరి 24 (వుదయం ప్రతినిధి)**

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని బీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం పేర్కొన్నారు ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజల్లో ముఖ్యంగా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం స్థాపించబడిన సందర్భంగా 2011 నుంచి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు అది ప్రతి భారత పౌరుడి బాధ్యత మనం వేసే ఒక్క ఓటు దేశ పాలన దిశను నిర్ణయిస్తుంది ఓటు వేయకపోవడం అంటే ప్రజాస్వామ్యానికి మనవంతు బాధ్యతను విస్మరించినట్టేనని స్పష్టం చేశారు బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు చేయడం అర్హులైన యువతను ఓటర్లుగా చేర్చడం ఓటరు జాబితాలో సవరణలు చేయించడం వంటి బాధ్యతలను బిఎల్ఓ లు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్న మూల స్తంభాలు బీఎల్ఓ లేనన్నారు యువ ఓటర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి పాలనకు మార్గం సుగమమవుతుందని పిలుపునిచ్చారు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలు మండలాలు గ్రామ స్థాయిలో ఓటరు నమోదు శిబిరాలు అవగాహన ర్యాలీలు సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమాలు ఒక్క రోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలన్నారు చివరగా నజీమా బేగం మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఓటరు ఉన్నప్పుడే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యం ప్రతి ఒక్కరూ తమ ఓటు విలువను గుర్తించి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు

## కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు...

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కోరుట్ల జనవరి 24 (వుదయం ప్రతినిధి) ఇందిర మహిళ శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని కావేరీ గార్డెన్స్ మెట్ పెల్లి పట్టణంలోని క్యాంప్ అవరణలో ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల కు చెందిన 646 మహిళా స్వశక్తి సంఘాలకు సుమారు 2 కోట్ల 62 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాలు మెట్ పెల్లి కి చెందిన 326 సంఘాలకు కోటి 22 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడంతో పాటు కోరుట్ల కు 18.70 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మెట్ పెల్లి పట్టణంలో 16.10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం 2025- 26 సంవత్సరానికి 2 లక్షల 72 వేల రూపాయల వ్యయంతో 3632 స్కూల్ విద్యార్థులకు చెందిన యూనిఫామ్ తయారీ పనిని మహిళా సంఘాలకు అందజేసారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు మహిళా స్వశక్తి సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి చిన్న వ్యాపారాలు ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించుకునేలా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు పునాదులని వారు బలపడితే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు గత ప్రభుత్వాలకంటే భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు కోరుట్ల నియోజకవర్గ మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని స్వయం ఉపాధితో పాటు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి సూచించారు మహిళల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అని స్పష్టం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ వివిధ శాఖల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### పీఎం శ్రీ నిధులను సంపూర్ణంగా

# వినియోగించుకోవాలి



*జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయే*

మహబూబ్ నగర్ జనవరి 24(వుదయం ప్రతినిధి)పీఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన నిధులను సంపూర్ణంగా వినియోగించాలని శనివారం కలెక్టర్ వి.సి కార్యాలయంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కె జి బి వి ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ అన్నారు.పీఎం శ్రీ స్కీమ్ పరిధిలో ఉన్న పాఠశాలల లో యోగా , సైన్స్, గణిత ప్రయోగలకు కావలసిన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన, పరిశ్రమల అవగాహన పర్యటనలు, కళలు–హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను సమయానికి, సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కేటాయించిన నిధులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగం కాకుండా మిగలకూడదని, ల్యాప్స్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు.పి.ఎం శ్రీ కింద 26 పాఠశాలలకు 20 రకాల గ్రాంట్ లకు సంబంధించిన బిల్లులు సోమవారం నాటికి ఆన్ లైన్ లో సమర్పించాలని ఆదేశించారు.పీఎం శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కు కలెక్టర్ సూచించారు. అవసరమైన మార్గనిర్దేశం అందిస్తూ పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్,పి.
ఏ.ఓ యాదగిరి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు



**మహబూబ్ నగర్ జనవరి 24(వుదయం ప్రతినిధి)**

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ముందు రహదారిపై ప్రయాణించే వాహన చోదకులకు హెల్మెట్ ధరించడం ఆవశ్యకతపై శనివారం రెవెన్యూ అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రవాణా అధికారి రఘు లు అవగాహన కలిగించారు.హెల్మెట్ ధరించిన వారికి నోట్ బుక్,పెన్నులు అంద చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చని,అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారని రెవెన్యూ అదనపు కలెక్టర్ వారికి అవగాహన కలిగించారు.

## మహిళా స్వశక్తి సంఘ భవనాలకు నిధుల మంజూరు...




**కోరుట్ల జనవరి 24 (వుదయం ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి (ఎంజీఎంఆర్ఇజిఎస్) ద్వారా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మహిళా స్వశక్తి భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి 10 లక్షల రూపాయలు 11 సంఘాలకు 1 కోటి 10 లక్షలు మంజూరు చేపించినందున శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇవి పూర్తిగా కేంద్ర నిదులైనప్పటికి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేము తీసుకోచ్చాము అనడం హాస్యాస్పదం ఉందన్నారుఅలాగే స్థానిక నాయకులు కూడా మేము తీసుకోచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు మీరు మండలానికి రాష్ట్ర నిధులు ఎం తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు కేంద్ర నిధులను కూడా మీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటూ సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అనే విదంగా మీరు వ్యవహారిస్తున్నారని వారు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు నాయకులు నరెడ్ల రవి ఆరే శివ సర్పంచ్ చిందం సుధాకర్ సీనియర్ నాయకులు పిడుగు ఆనంద్ దేశవేణి సునీల్ రెడ్డి దండిక లింగం కంటే రాజం కల్లెడ ప్రసాద్ దయ్య లక్ష్మినర్సయ్య చిర్ణం రాజారెడ్డి కాసోజీ ప్రతాప్ వినోద్ శ్రీకర్ నవీన్ శ్రీను కిషోర్ రాజేష్ శ్రీకాంత్ హేందర్ సాయికిరణ్ నర్సయ్య శేఖర్ సాయి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాదిపై దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నాం..

*కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్*



**కోరుట్ల జనవరి 24 (వుదయం ప్రతినిధి)**

సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాది కుంచెం అశోక్ లీగల్ నోటీస్ పంపించారని ప్రత్యర్థులు భౌతికంగా దాడి చేయడం హేయమైన దుర్మార్గమైన చర్యగా అభివర్ణిస్తూ న్యాయ వ్యవస్థ ను అవమానించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు శనివారం కోరుట్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాది పై జరిగిన దాడికి నిరసనగా సిద్దిపేట జిల్లాలోని అన్ని కోర్టుల విధులు నిలిపి వేసి న్యాయవాదులు కోర్టుల ఎదుట ధర్నా నిర్వహించారని న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరంగా ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు న్యాయవాదులపై ఇలాంటి భౌతిక దాడులు జరగకుండా నిరోధించాలంటే “అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్” అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు సిద్దిపేట న్యాయవాదిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని పోలీస్ శాఖను కోరారు న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ హెచ్చరించారు